بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 04.11.2022 (Telugu)**

# తహ్‌రీకె జదీద్ 88వ సంవత్సరములో జమాఅత్ సభ్యుల ద్వారా అందించిన ధన త్యాగముల ప్రస్తావన-89వ వార్షిక ప్రారంభోత్సవ ప్రకటన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 04.11.2022 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు నవంబర్ నెల మొదటి శుక్రవారము. గత సాంప్రదాయము ప్రకారము నేడు ఖుత్బాలో తహ్‌రీకె జదీద్ నూతన వార్షిక ప్రకటన చేయబడును. గత సంవత్సరంలో లభించిన అల్లాహ్ తఆలా శుభముల వర్షము ప్రస్తావించబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రవక్తలు తన లక్ష్యములను చేరుకొనుటకు ధనమునకు పిలుపునిచ్చిరి. పవిత్ర ఖురాన్‌లో కూడ ఇందుకు పిలుపు ఇవ్వబడెను. పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు స్పష్టము చేసెను. అల్లాహ్ తఆలా మీరు చేస్తున్న ధన త్యాగములకు ప్రతిఫలము ఈ ప్రపంచములోనే అందించును. అల్‌బఖరహ్ అధ్యాయములోని సూక్తి 262లో అల్లాహ్ తఆలా దైవ మార్గములో వినియోగించు సామెత తెలుపుతు ఇట్లనెను. వినమ్రతతో అల్లాహ్ తఆలా మార్గములో వినియోగించు విశ్వాసుల ఋణము అల్లాహ్ తఆలా ఎన్నడు వుంచుకోడు. ఇహపరలోకములో అంతు లేకుండా కరుణిస్తాడు.

ఈ కాలములో అల్లాహ్ తఆలా ధర్మ ప్రచారము కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఇస్లాం ప్రచారము, దైవ ఏకత్వ స్థాపన కొరకు తమ వంతు బాధ్యత నెరవేర్చుట వారిని విశ్వసించేవారి కర్తవ్యము. స్వచ్ఛతతో అతని హక్కు చెల్లించినచో అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుదురు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నమాజ్, ఉపవాసము, అల్లాహ్ తఆలాను స్మరించుట అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయుటను అనేక రెట్లు పెంచి వేయును. ఒక స్వచ్ఛమైన విశ్వాసికి ధన త్యాగము మాత్రమే కాక ప్రార్థనలు కూడ అనివార్యమని ఈ హదీసులో అల్లాహ్ తఆలా సూచించెను. అనంతరం అల్లాహ్ తఆలా ఎలా కరుణించుననగా మానవుడు ఆశ్చర్యానికి గురగును. మనము దైవ మార్గములో ఖర్చు చేశామని మానవుడు ఆనందించకూడదు. ప్రార్థనలు కూడ చాలా ముఖ్యమని గమనించవలెను.

హజ్రత్ రాబిఅ బస్రీకి అల్లాహ్‌పై వున్న సంపూర్ణ నమ్మకమును ప్రస్తావిస్తు ఆమె దైవ మార్గములో

రెండు రొట్టెలు దానము చేయగా అతిథుల కొరకు 20 రొట్టెలను అల్లాహ్ తఆలా ఎలా అందించెనో హుజూరె అన్వర్ వివరించిరి.

అల్లాహ్ తఆలా నేడు ధార్మిక అవసారలను తీర్చుటకు హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపించెను. జమాఅత్ ద్వారా ధర్మ ప్రచార పనులు జరుగుతున్నవి. జమాఅత్ ప్రతి సంవత్సరం అనేక మిలియన్ పౌండ్లు లిటరేచర్, మస్జిదులు, ప్రచార కేంద్రముల నిర్మాణము కొరకు వినియోగిస్తుంది. అభివృద్ధి చెందిన దేశముల డబ్బు అఫ్రీకా, భారత్‌తో పాటు అనేక దేశములలో ఖర్చు చేయబడుతుంది. అల్లాహ్ తఆలా కృపానుసారము ఆర్థిక పరిస్థితులు క్షీణించినను జమాఅత్ సభ్యులు ఈ ఖర్చులను పూర్తి చేస్తున్నారు. అల్లాహ్ తఆలా కూడ తన కరుణ దృశ్యములను చూపిస్తున్నాడు. పేద, ధనిక దేశములలో ప్రతి చోట త్యాగధనులను విచిత్రముగా కరుణిస్తున్నాడు.

దీని తర్వాత హుజూరె అన్వర్ లైబేరియా, ఆస్ట్రేలియా, తన్జానియా, గేంబియా, నైజేరియా, గనీకనాకరి, భారత్‌తో సహా ప్రపంచములోని వివిధ దేశముల స్త్రీ, పురుషులు, వయోజనులు, పిల్లలు, పేదలు, ధనికలు అనగా విభిన్న శ్రేణులు, రక రకాల జాతులకు చెందిన స్వచ్ఛమైన అహ్మదీయుల ధన త్యాగపు విశ్వాసభరిత సంఘటనలను ప్రస్తావించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. భారత దేశము నుండి వకీలుల్ మాల్ గారిట్లు తెలిపిరి. ఇక్కడ ఒకరు తహ్రీకె జదీద్ ధన త్యాగములో ముందంజలో వుంటారు. బజెట్‌ను పెంచాలని వారికి పిలుపు ఇవ్వబడిన ప్పుడు ఎంత పెంచాలని వారడిగిరి. తమ వనరులను బట్టి ఎంత పెంచగలరో పెంచండని వారికి సమాధానమివ్వబడెను. కాని మీరే చెప్పండని కేంద్ర ప్రతినిధిని వారు ఒత్తడి చేసిరి. అలాగేతై పది లక్షల రూపాయలు పెంచండని వారికి చెప్పబడెను. ఇంతకు ముందు వారు ఐదు లక్షలు చెల్లించినను వారు బజెట్‌ను పెంచి మొత్తం చెల్లించిరి. వారిట్లు తెలిపిరి. నాకొక ఇల్లు వున్నది. అది రిజిస్ట్రిరి కావడం లేదు. దాని వలన నాకు చాలా భారీ నష్టము వాటిల్లే అవకాశముండెను. కాని బజెట్ పెంచిన కొన్ని రోజుల లోనే చాలా కాలము నుండి పూర్తి కాని ఈ పని పూర్తి అయినది. జరిగే నష్టమును అల్లాహ్ తఆలా పూర్తి చేసెను. అల్లాహ్ తఆలా ధనికుల ఋణముంచుకోడు పేదల అప్పు వుంచుకోడు. ప్రతి ఒక్కరిని వారి స్థోమత మేరకు కరుణిస్తాడు.

భారత దేశము నుండే వకీలుల్ మాల్ గారిట్లు వ్రాశారు. కశ్మీరులోని ఒక వైద్యులు కశ్మీర్ విశ్వవిద్యాలయములో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. వాగ్దానము మేరకు చెల్లించియుండిరి. అనంతరం వారిట్లు తెలిపిరి. నాకు ప్రగతి ఇచ్చి చీఫ్ సైంటిస్ట్‌గా నయిమించబడ్డాను. నా జీతములో కూడ అసాధారణ పెరుగుదల సంభవించినది. కావున వారు తమ తహ్రీకె జదీద్ వాగ్దానమును కూడ పెంచిరి.

తహ్రీకె జదీద్ 88వ సంవత్సరం ముగియగా అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ ఈ సంవత్సరం ఈ ఆర్థిక వ్యవస్థలో 16.4 మిలియన్ పౌండ్ల త్యాగము సమర్పించు అనుగ్రహము పొందెను. ప్రపంచ ములో వేగంగా క్షీణిస్తున్న ఆర్థిక స్థితిగతులను తట్టుకొంటూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అల్లాహ్ తఆలా కృపానుసారము 1.1 మిలియన్ పౌండ్లు అధికంగా వసూలయ్యెను.

ఈ సంవత్సరం కూడ ప్రపంచవ్యాప్తంగా జర్మనీ మొదటి స్థానంలో నిలిచినది. అల్లాహ్ తఆలా

కృపానుసారము పాకిస్తాన్ కూడ చాలా బగానే త్యాగములు చేసెను. కాని అక్కడ ఆర్థిక స్థితులు చాలా దిగజారి పోయినవి. రూపాయి విలువ తగ్గిపోవడంతో వారు వెనకబడి పోయారు. లేనిచో త్యాగములో వారు ముందడుగే వేశారు. జర్మనీ ముందంజలోనే వున్నది. కాని స్థానిక కరెన్సీ (ద్రవ్యం) ప్రకారము వారిలో తగ్గుదల వచ్చినది. ఇంగ్లాండ్, అమెరికాలో వస్తున్న పెరుగుదల ఇలాగే కొనసాగినచో వారు జర్మని కంటే ముందుకు వెళ్లే ఆస్కారమున్నది. ఇలాగే కెనడా, ఆస్ట్రేలియా, భారత్, ఘానా జమాఅత్ చందాలలో కూడ చెప్పుకొదగ్గ పెరుగుదల ఏర్పడినది.

కార్యాచరణ ప్రకారము చెప్పుకోదగ్గ ఇతర జమాఅత్‌లు ఇట్లు గలవు. హాలేండ్, ఫ్రాన్స్, స్వీడన్, జార్జియా, నార్వే, బెల్జియం, బర్మా, మలేషియా, న్యూజిల్యాండ్, బంగ్లాదేశ్, కరీబాతీ, ఖజాఖిస్తాన్, తతారిస్తాన్, ఫిల్పాయిన్, మధ్య ప్రాచ్యమునకు చెందిన ఒక జమాఅత్ కూడ గలదు.

అఫ్రీకా దేశములలో వసూలు పరంగా ముందు వరుసలో వున్న జమాఅత్‌లు ఇట్లు గలవు. ఘానా, మారీషస్, నైజేరియా, బుర్కీనాఫాసు, తన్జానియా,గేంబియా, లైబేరియా, యుగాండా, సీరాలియోన్, బేనిన్.

తల సరి చెల్లింపులపరంగా వరుసగా అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా గలవు. చందాదారుల మొత్తం సంఖ్య అల్లాహ్ తఆలా కృపానుసారము 15 లక్షల 94 వేలు.

చందాదారులను చేర్చు విషయంలో అఫ్రీకా దేశములలో నైజేరియా ప్రథమ స్థానంలో వుండగా తర్వాతి స్థానంలో గనీబసావు, కాంగో బ్రాజీల్, గనీకనాకరీ, తన్జానియా, కాంగో కన్షాసా, గేంబియా, కేమరూన్, ఆయురికోస్ట్, నైజేర్, సెనిగాల్, బుర్కీనాఫాసూ నిలిచినవి.

అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రథమ కార్యాలయ ఖాతాలు కొనసాగుతున్నవి.

భారత దేశములోని మొదటి పది జమాఅత్‌లు ఇట్లు గలవు. కోయంబత్తూర్ (తమిళనాడు), ఖాదియాన్, హైద్రాబాద్, కరులాయి, పత్తపిరియం, కాలీకట్, బెంగళూరు, మేలపాలెం, కొల్కత్త, కేరంగ్.

త్యాగముల పరంగా భారత్‌లోని మొదటి పది రాష్ట్రములు ఇట్లు గలవు. కేరళ, తమిళనాడు, కర్ణాటక్, జమ్ము కశ్మీర్, తెలంగాణ, ఒడిశా, పంజాబ్, బంగాల్, ఢిల్లీ, మహారాష్ట్ర.

త్యాగములు సమర్పించిన వారందరి కొరకు దుఆ చేస్తూ హుజూరె అన్వర్ ఇట్లనిరి. త్యాగములు చేయు వారందరి ధనము, కుటుంబములలో అల్లాహ్ తఆలా అనంత శుభములు కలిగించుగాక!

ఖుత్బా చివరలో ఒక వెబ్ సైట్ ప్రారంభ ప్రకటన చేస్తూ హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇంగ్లాండ్ అహ్మదియ్య చరిత్ర గురించి యు.కె. జమాఅత్ ఒక వెబ్‌సైట్‌ను మొదలు పెట్టింది. పశ్చిమములో సన్మార్గ ప్రచారమును పూర్తి చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన కృషి గురించి పరిశోధనాత్మక వ్యాసములు ఈ వెబ్‌సైట్‌లో పొందుపరచబడినవి. చౌధ్రి ఫతహ్ ముహమ్మద్ సియాల్ గారు (రజి) ఇక్కడికి వచ్చినప్పటి నుండి అనగా 1913వ సం॥లో యు.కె.లో జమాఅత్ ప్రారంభమైనదని భావించబడుతుంది. కాని ఇంగ్లాండ్, ఐరోపాలోని ఇతర దేశములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశము వారు (అ) ముజద్దిద్‌గా ప్రకటించుకున్న వెంటనే చేరినది. అనగా తమ సందేశమును అందించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ఉత్తరము వ్రాసి, ఆంగ్ల

కరపత్రము 8 వేల సంఖ్యలో ముద్రించి భారత దేశము, ఇంగ్లాండ్‌లో గల ప్రముఖ, గౌరవనీయ పాద్రీలు, వివిధ సంస్థలు, ధార్మిక నాయకులకు ఈ సందేశము అందించుటకు పంపిరి. దీని ఉదాహరణ ఇట్లు గలదు. యు.కె.లో చార్లెస్ బ్రెడ్‌లా నామము గల ఒక రాజకీయవేత్త నాస్తికులుగా వుండిరి. అతనికి 1885వ సం॥లో వారి (అ) ఆహ్వానము అందినది. ఈ విషయమును ఇక్కడి ఒక పత్రిక కోర్‌కాన్‌స్టిట్యూషన్ 8 జూన్ 1885 తేదీ నాటి తన సంచికలో ప్రచురించెను. ఇదే విధంగా థ్యాసోఫిస్ట్ సొసైటీ వ్యవస్థాకులలో ఒకరైన హిన్రీ స్టీల్ ఆల్‌కాట్‌కు కూడ ఇదే ఆహ్వానము 1886 సం॥లో అందినది. ఈ విషయమును అతడు తన ఒక పత్రిక థ్యాసోఫిస్ట్ సెప్టెంబర్ 1886 సంచికలో ముద్రించెను.

ఈ వెబ్‌సైట్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర కాలము గురించి ఒక టైమ్‌లైన్ సిద్ధము చేశారు. ఇందులో పశ్చిమములో సత్య సందేశము గురించి వాస్తవాలను పొందుపరచినారు. ఇలాగే యాయూనీర్ మిసనరీస్ పేరుతో మరొక టైమ్ లైన్ కూడ సిద్ధము చేయనైనది. ఇందులో ప్రథమ ముబల్లిఘీనె సిల్సిల అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల పరిచయం, యుకె.లో వారి సేవలను ప్రస్తావించారు. ఇంకా పాద్రీ యగెట్‌కు సంబంధించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణిని వివరించు వ్యాసము పూర్తి ఆధారాలతోసహా ప్రచురించనైనది. ఇలాగే చరిత్రను ఆధారం చేసుకొని పరిశోధనాత్మక వ్యాసములు కూడ చేర్చబడినవి. తద్వారా నవయువకులకు తమ తాత ముత్తాతలు ఏ ఉద్దేశముల కొరకు ఈ దేశములకు వచ్చారో స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ వెబ్‌సైట్ చిరునామా ఇట్లు గలదు. history.ahmadiyya.uk ఇది కూడ నేటి నుండే ప్రారంభమగును. ఇప్పటికే ఇది నడుస్తున్నది. కాని వీరు అధికారికంగా, ఆచారము మేరకు ప్రారంభోవత్సము చేయదలచిరి. ఇది మన వారికి ఇతరులకు కూడ లాభదాయకమగుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మ(యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమ(య్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*